మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 189
పేజీలు : 4

శుక్రవారం
06.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

### గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన

## అభ్యర్థులకు హైకోర్టులో ఊరట

### సింగిల్ జడ్జి తీర్పు రద్దు




**టి మీడియా, ఫిబ్రవరి 5 ,హైదరాబాద్‌బ్యూరో :** గ్రూప్?-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఇవాళ భారీ ఊరట లభించింది. నియామకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్?-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్? జవాబు పత్రాలు పునర్?మూల్యాంకనం చేయాలని గతంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్?-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభుత్వం నియామక పత్రాలను అందజేసింది.

## సమగ్రాభివృద్ధికి

# బృహత్ ప్రణాళిక

## వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు



- **ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**టి మీడియా, ఫిబ్రవరి 5 , కరీంనగర్ :** వరంగల్ -కరీంనగర్ పట్టణాల సమగ్రాభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బృహత్ ప్రణాళికను ప్రకటించారు. ఈ రెండు పట్టణాలకు ఔటర్ రింగ్ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. ఆ రెండింటినీ కలిపే విధంగా రోడ్లను విస్తరించడమే కాకుండా రెండింటి మధ్య అతి పెద్ద డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. డంప్ యార్డ్ వద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్‌లో నిర్వహించిన "ప్రజాపాలన -- ప్రగతి బాట" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చొప్పదండిలో రూ. 45.15 కోట్లతో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ కి, అలాగే రూ. 5 కోట్లతో గంగాధర మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు విమానాశ్రయం పూర్తి కరీంనగర్ ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసి జంట నగరాలుగా వాటిని దేశానికే ఆదర్శంగా నిలబడే మున్సిపల్ కార్పొరేషన్లుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. 027 లో రాబోయే గోదావరి పుష్కరాల కోసం ఆదిలాబాద్ బాసర పుణ్యక్షేత్రం నుంచి ఖమ్మం, భద్రాచలం వరకు ఉన్న అన్ని దేవాలయాలను పూర్తిస్థాయి ప్రణాళికలతో అభివృద్ధి చేస్తాం. అందుకు అవసరమైతే నాలుగైదు వేల కోట్లను ఖర్చు చేసి వాటిని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా. పుష్కరాల నాటికి బాసర నుంచి భద్రాచలం వరకు దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా, పుణ్యక్షేత్రాలుగా మధ్యలో అటవీ ప్రాంతాల్లో ఎకోటూరిజంను కూడా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, యువకులు, ఆడబిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలన్న సంకల్పంతో రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ, గిట్టుబాటు ధర, సన్నవడ్లకు బోనస్, రైతు బీమా, రైతుభరోసా వంటి సంక్షేమ కార్యక్రమాలతో వ్యవసాయ రంగానికి దేశంలోనే అత్యధికంగా 1.15 లక్షల కోట్లను ఖర్చు చేశాం. గడిచిన రెండేండ్లలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. బీసీ, ఎస్సీ హాస్టళ్లు శిథిలావస్థలో ఉంటే పిల్లలకు మెరుగైన విద్యను అందించడానికి వంద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నాం. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు 40 శాతం మేరకు మెస్ చార్జీలను, 200 శాతం మేరకు కాస్మెటిక్ చార్జీలను పెంచాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడాలన్న లక్ష్యంతో ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యంతో మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే 27 వేల కోట్ల రూపాయలు అందించాం. మహిళా సంఘాలకు వెయ్యి బస్సులను అప్పగించడమే కాకుండా, పెట్రోల్ బంకులు, వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రాలను కేటాయించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేండ్లలో ఏం చేశామో శాసనసభ వేదికగా వెల్లడించడానికి సిద్ధంగా ఉన్నాం. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడాల్సిన అవసరం లేదు. అభివృద్ధి చేసుకునే సత్తా తెలంగాణకు ఉంది" అని అన్నారు. సభలో జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ప్రసంగించారు. ఈ సభలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిఈ సందర్భంగా కరీంనగర్ శ్రీ సీతారామచంద్ర జిల్లా మహిళా సమాఖ్యకు రూ. 110.10 కోట్ల చెక్కును అందించారు.

## పుస్తకంపై వివాదం- నడ్డా వర్సెస్ ఖర్గే

### రాజ్యసభ నుంచి విపక్షాల వాకౌట్



**టి మీడియా, ఫిబ్రవరి 5, డిల్లీ బ్యూరో :** రిటైర్డ్ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె పుస్తకం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై గురువారం రాజ్యసభలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. పార్లమెంటులో అంతర్గత భాగాలుగా లోక్‌సభ, రాజ్యసభ ఉన్నప్పటికీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీని కొన్ని అంశాలపై మాట్లాడనివ్వక పోవడం దారుణం అని రాజ్యసభ విపక్ష నేత, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశంపై మాట్లాడే అవకాశాన్ని రాహుల్‌కు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈవిధంగా లోక్‌సభను నడపడం సరికాదని ఖర్గే పేర్కొన్నారు.అయితే ఖర్గే వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభ వ్యవహారాల గురించి రాజ్యసభలో ప్రస్తావన తేకూడదు అనే విషయాన్ని ఖర్గే తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఆ తరహా అంశాలపై రాజ్యసభలో మాట్లాడే అవకాశాన్ని ఇచ్చేది లేదన్నారు. నడ్డా వ్యాఖ్యలకు నిరసనగా విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి.

### మున్సిపల్ ఎన్నికల్లో

# రెబల్స్ బెడద

### ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్



**టి మీడియా, ఫిబ్రవరి 5 ,హైదరాబాద్‌బ్యూరో :** తెలంగాణలో ఎక్కడ చూసిన పురపాలక ఎన్నికల సందడి నెలకొంది. పురపోరులో అసమ్మతి సెగలు మాత్రం ఆరడం లేదు. నామినేషన్ల ముందు నుంచి పలు పార్టీలు చేస్తున్న బుజ్జగింపులు ఫలించకపోవడంతో పలువురు పార్టీకి వ్యతిరేకంగా బరిలో నిలిచి(రెబల్స్?) ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్?, బీజేపీ పార్టీలకు చాలా వార్డుల్లో తిరుగుబాటు అభ్యర్థులతో ఇబ్బందికర పరిస్థితి ఉంది. కొన్నిచోట్ల హెచ్చరికలు ఫలించకపోవడంతో వారిపై సస్పెన్షన్ వేటు వేశారు. అయినప్పటికీ పరిస్థితుల్లో మార్పు లేదు. వారి కారణంగా పలుచోట్ల తమ గెలుపోటములు తారుమారయ్యే అవకాశం ఉందని పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

మిగతా 4లో..

## మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

### రూ.40కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా



**టీ మీడియా ,ఫిబ్రవరి 5, ములుగు** మేడారం మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. దీని కోసం దాదాపు పది రోజుల సమయం పట్టనుందని అధికారులు చెబుతున్నారు. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు మేడారం జాతరకు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం మహాజాతర అమ్మవార్లు వనప్రవేశం చేయడంతో పరిసమాప్తమైన నేపథ్యంలో హుండీల లెక్కింపు ప్రక్రియ ఈరోజు మొదలవడంతో హనుమకొండ నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను చేశారు. మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి లెక్కింపును లాంఛనంగా ప్రారంభించగా ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

#### లెక్కింపు ప్రక్రియలో 500ల మంది సభ్యులు

సమ్మక్క సారలమ్మ గద్దెల చెంత 588, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల చెంత 152 చొప్పున ఇంకా వడి బియ్యం కోసం 3, తిరుగువారం కోసం 40 మొత్తం 788 హుండీలను ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది, సేవా సమితి నుంచి 500 మంది సభ్యులు ఈ లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. దీనికోసం పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

#### వేలల్లో మొదలై కోట్లకు చేరిన అమ్మవారి కానుకలు

సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వచ్చే కానుకలు తొలుత వేలు, ఆ తర్వాత లక్షల్లోకి చేరి క్రమంగా కోట్లకు చేరుకుంది. 2018 సంవత్సరంలో రూ. 8.14 కోట్లు, 2020లో రూ. 9.87 కోట్లు, 2022లో రూ. 12.45 కోట్ల ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం వచ్చింది. ఈసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతరకు భక్తులు భారీగా పోటెత్తినందున ఆదాయం కూడా అదే రీతిలో పెరుగుతుందని ప్రభుత్వ యంత్రాంగం భావిస్తోంది.

#### తిరుగువారం పండుగకూ తగ్గని భక్తులు

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గత నెల 28 నుంచి 31 వరకూ మహాజాతర అంగరంగ వైభవంగా జరిగింది. వనమంతా సందడి నెలకొని పరిసరాలు జన మేడారంగా మారిన దృశ్యాలు చూశాం. మేడారం మహాజాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తుల తాకిడి భారీ సంఖ్యలో పెరిగింది. జాతర ముగిసిన అనంతరం వచ్చిన ఆదివారం, ఆ తరువాత నిన్న బుధవారం జరిగిన తిరుగువారం పండుగ సందర్భంగా కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్నారు.

**మేడారం ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా గద్దెల చుట్టూ ఏర్పాటు చేసిన రాతి దిమ్మెలు కొంత వరకు కదిలిన నేపథ్యంలో అవి కింద పడకుండా తీసి పక్కన పెట్టినట్లు మంత్రి కొండా సురేఖ వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి మిగతా పెండింగ్ పనులతో పాటు శాశ్వత నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈసారి మేడారానికి సుమారు రెండున్నర కోట్ల వరకు భక్తులు వచ్చారన్న ఆమె ఇంతమందికి సౌకర్యాలపై ఏర్పడిన చిన్న చిన్న ఇబ్బందులు సహజమేనని చెప్పారు.ఇక్కడ 23 సీసీ కెమెరాలు పెట్టాం. అయ్యగార్లు కూడా ఉంటారు. అదేవిధంగా ఎండోమెంట్, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో లెక్కింపు ప్రక్రియ పర్యవేక్షణ కొనసాగుతోంది. గత జాతరలో రూ.13 కోట్లు వచ్చాయి. ఇప్పుడు దానికి 3 రెట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్నాం. ఎందుకంటే కోటిన్నర నుంచి రెండున్నర కోట్లకు భక్తులు పెరిగారు. దాని వల్ల కానుకలు ఎక్కువగానే వస్తాయని అంచనా వేస్తున్నాం. 280 హుండీలు కూడా అదనంగా పెట్టాం. లెక్కింపునకు సమయం కూడా ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది" -కొండా సురేఖ, దేవాదాయ శాఖ మంత్రి**

### ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి

# ఆమోదం

### మోదీపై దాడికి ప్లాన్!-స్పీకర్ క్లారిటీ

**టి మీడియా, ఫిబ్రవరి 5, డిల్లీ బ్యూరో :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ ఆసక్తికర సంఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ గురువారం ఆమోదించింది. సాధారంగా ఈ తీర్మానంపై ప్రధాని ముగింపు ఉపన్యాసం ఇస్తారు. కానీ, ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని ఆమోదించడం గమనార్హం. ప్రధాని ప్రసంగం లేకుండా ఈ తీర్మానం ఆమోదించడం 2004 తర్వాత ఇదే మొదటిసారి.లోక్‌సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లాన్ చేసారని లోక్?సభ వర్గాలు తెలిపాయి. ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు పథక రచన చేసినట్లు తెలిసినట్లు వెల్లడించాయి. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా స్పీకర్ ఓం బిర్లా సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఫలితంగా, దశాబ్దాల సంప్రదాయానికి భిన్నంగా, ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

ఈ అంశంపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు. సభకు రావొద్దని ప్రధాని మోదీకి తానే సూచించినట్లు పేర్కొన్నారు.



-మహిళా ఎంపీలే అస్త్రంగా

లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్లు సమాచారం. వారు బ్యానర్లతో మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు. ప్రసంగించేందుకు మోదీ అందుబాటులోనే ఉన్నప్పటికీ, ఈ కుట్ర గురించి సమాచారం రావడంతో స్పీకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే సభను వాయిదా వేయాలని నిర్ణయించారు" అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. నిన్న అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని సీటు దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే.

మిగతా 4లో..

### తిరుమల లడ్డూ కల్తీ గురించి

# వాస్తవాలు తెలియాలి

### కూటమి నేతలు



**టి మీడియా, ఫిబ్రవరి 5, తిరుమల** పవిత్రమైన తిరుమల లడ్డూని కల్తీ చేసిన వైఎస్సార్సీపీ పాలకులు వెంకటేశ్వరస్వామి పైనే దాడికి ఒడిగట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలతో పాటు ఎక్కడ వీలు చిక్కితే అక్కడ అన్నట్లుగా పది దేవాలయాల్లో కల్తీకి పాల్పడడంతో పాటు అనేక దేవాలయాలను ధ్వంసం చేశారని మండిపడ్డారు. భగవంతుడుపై పగ పట్టి, ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీపీదని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్? దుయ్యబట్టారు. దేవుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు లేవని ఆక్షేపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆరోపించారు. మహాపచారానికి పాల్పడిన వారిని దేవుడి ముందు మోకరిల్లేలా చేస్తామని కూటమి నేతలు హెచ్చరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై కూటమి పార్టీ అగ్రనేతలు కీలకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు నారా లోకేష్,

మిగతా 4లో..

# కరెంట్ కనెక్షన్‌లో కొత్త నిబంధనలు వచ్చాయి

- వ్యవసాయ కనెక్షన్లకు అదనపు రుసుములుండవు

**టి మీడియా, ఫిబ్రవరి 5 ,హైదరాబాద్‌బ్యూరో :**
ఎవరైనా కొత్త కరెంట్?? కనెక్షన్ అడగ్గానే కొందరు విద్యుత్? శాఖ ఉద్యోగులు తమకు ఇష్టమైన కాంట్రాక్టర్లను రంగంలోకి దించి అంచనా వ్యయం పేరుతో డబ్బులు డిమాండ్? చేస్తూ వారు సాగిస్తున్న దందాలకు అడ్డుకట్ట వేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్? నియంత్రణ మండలి ఈఆర్?సీ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంచనాలు తయారు చేసే నిబంధనలను ఈఆర్?సీ పూర్తిగా రద్దు చేసింది. తాజాగా ఈఆర్?సీ ఆదేశాల మేరకు కొత్త నిబంధనలను గురువారం నుంచి అమలుకు విద్యుత్? పంపిణీ సంస్థలు డిస్కంలు నిర్ణయించాయి.



**కొత్త మార్గదర్శకాలు జారీ**
కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్? జారీకి మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేశాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015లో విద్యుత్తు నియమావళికి ఒకసారి సవరణ చేయగా మళ్లీ పదేళ్ల తర్వాత మరో కీలక సవరణ చేసినట్లు ఈఆర్?సీ వివరించింది. కొత్త నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఎవరైనా కొత్త కరెంటు కనెక్షన్? కావాలని డిస్కంకు దరఖాస్తు చేయగానే వెంటనే కనెక్షన్? అందించాలి. అంచనా వ్యయం వేశామని, అది మొత్తం చెల్లించాలని వినియోగదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్? సిబ్బంది డబ్బులు అడగకూడదు.

**ఉత్తర్వుల్లోని ముఖ్యాంశాలివే**
ఇప్పటివరకు ఏదైనా అపార్టుమెంటులో ఫ్లాట్? లేదా వాణిజ్య భవనంలో కొంతభాగం కొన్నవారి నుంచి బిల్డర్లు డెవలప్?మెంట్? ఛార్జీ పేరుతో వారికి తోచినట్లు కరెంటు కనెక్షన్?కు కొత్త ట్రాన్స్?ఫార్మర్? ఏర్పాటు వ్యయం పేరుతో వసూలు చేస్తున్నారు. ఇకపై అలా చేయడానికి వీల్లేదు.అపార్టుమెంట్లు, వాణిజ్య భవనాలకు ప్రత్యేక ట్రాన్స్?ఫార్మర్? డబ్బుని ఇక వేరుగా డిస్కంలు వసూలు చేయడానికి కుదరదు. ఆ భవనంలో మొత్తం ఫ్లాట్లు, లిఫ్ట్?, వాటర్? కనెక్షన్? వంటి కామన్? వినియోగానికి కలిపి ఎన్ని కరెంటు కనెక్షన్లు ఇస్తున్నారు. వాటి మొత్తం లోడు ఎంత అనేది లెక్కించాలి. దీని ప్రకారం ప్రతి కిలోవాట్?కు రూ.10 వేల చొప్పున డిస్కంకు కట్టాలి. అదనంగా మరో రూ. 10 వేల చొప్పున డిస్కంకు కట్టాలి. అదనంగా మరో రూ. 200 చొప్పున సెక్యూరిటీ డిపాజిట్? కట్టాలి. వాణిజ్య భవనాలకూ ఇవే నిబంధనలు వర్తిస్తాయి. ఈ రుసుములు కట్టిన అపార్టుమెంట్లకు ట్రాన్స్?ఫార్మర్?ను డిస్కం నేరుగా ఏర్పాటు చేయాలి. దానికి అదనంగా ఏమీ వసూలు చేయరాదు. ఒకవేళ వినియోగదారుడి వ్యయంతో ప్రత్యేక ట్రాన్స్?ఫార్మర్?ను ఏర్పాటు చేస్తే దాన్ని డిస్కం నిర్వహించాలి. దాని నుంచి ఇతర వినియోగదారులకు కనెక్షన్లు ఇవ్వకూడదు.కొత్తగా ప్లాట్లు వేసే రియల్?ఎస్టేట్? వ్యాపారులు ట్రాన్స్?ఫార్మర్? ఏర్పాటు అయ్యే ఖర్చుని వారే భరించాలి. పొలంలో కొత్తగా బోరు వేయించిన రైతు కరెంటు కనెక్షన్?కు దరఖాస్తు చేస్తే కిలోవాట్?కు రూ.వెయ్యి చొప్పున మాత్రమే డిస్కం వసూలు చేయాలి.ఎలక్ట్రిక్? వాహనాల ఛార్జింగ్? స్టేషన్? ఏర్పాటు చేసుకుంటే 20 కిలోవాట్లలోపు అయితే రూ.3,400 అంతకు మించితే రూ. 8 వేల చొప్పున రుసుం చెల్లించాలి.

20 కిలోవాట్ల వరకు సర్వీస్? లైన్? ఛార్జీలతోపాటు డెవలప్?మెంట్? ఛార్జీలను డిస్కంలు వసూలు చేస్తాయి. 20 కిలోవాట్లు దాటితే కేవలం సర్వీస్? లైన్? ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తాయి. ఇప్పటికే అమల్లో ఉన్న డెవలప్?మెంట్? ఛార్జీలు కిలోవాట్?కు ఇంటి అవసరాలకు రూ.1,646 వాణిజ్య అవసరాలకు రూ. 2,275 ఖర్చు అవుతున్నాయి.గృహ విభాగంలో ఇంటి విస్తీర్ణం ఆధారంగా కనీస లోడ్?ను నిర్ణయించారు. 500 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఉన్న ఇంటికి/ఫ్లాట్?కు కనీసం 2 కిలోవాట్లు తీసుకోవాల్సి ఉంటుంది.ఒక ఫ్లాట్? కొనుగోలు ముందుగా దానికి ఉన్న కరెంటు కనెక్షన్? లోడు ఎంత అనేది చెక్? చేసుకోవాలి. దానికి ఉదాహరణకు 3 కిలోవాట్ల లోడుతో కనెక్షన్? బిల్డర్? ముందే తీసుకుని ఉంటే రూ.30,600 మాత్రమే అతనికి ఇవ్వాలి. అదనంగా కామన్? కనెక్షన్? లోడు 10 కిలోవాట్ల కనెక్షన్?కు బిల్డర్? డిస్కంకు చెల్లించిన రూ.1,02,000ను మొత్తం 30 ఫ్లాట్లకు సమానంగా పంచితే ఒక ఫ్లాట్?కు రూ.3,400 అవుతుంది. ఇది మాత్రమే బిల్డర్?కు అదనంగా చెల్లించాలి. అంటే ఆ ఫ్లాట్?కు మొత్తం రూ.34 వేలు మాత్రమే బిల్డర్?కు ఇవ్వాలి.ఒకవేళ అపార్టుమెంటు లేదా వాణిజ్య భవనంలోని అన్ని కనెక్షన్ల లోడు 20 కిలోవాట్లలోపు ఉంటే రూ.4,600 చొప్పున ఒక్కో కిలోవాట్?కు కట్టాలి.రైతులు ఎక్కువగా బోరుకు 5 అశ్వికశక్తి (హెచ్?పీ) కరెంటు మోటారు పెడతారు. దీనికి సాధారణంగా 3.8 కిలోవాట్ల లోడు కరెంటు కనెక్షన్? తీసుకుంటారు. దీనికి రూ.3,800 చెల్లిస్తే సరిపోతుంది. ఇది కాకుండా కిలోవాట్?కు మరో రూ.1,200 డెవలప్?మెంట్? రుసుం తీసుకుంటారు. అంతేకాకుండా అవుట్? రైట్? కంట్రిబ్యూషన్? (ఓఆర్?సీ) పేరుతో అదనంగా ఇంతకాలం వసూలు చేస్తున్న రుసుములన్నీ ఇక నిలిపివేయాలని ఈఆర్?సీ స్పష్టం చేసింది.



## పంచాయతీ భవనం కు భూమి పూజ

**టీ మీడియా, ఫిబ్రవరి 5, చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీ భవనం లేకపోవడం చాలా ఇబ్బందులకు గురవుతున్న గ్రామ ప్రజలు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మేము గెలుస్తే గ్రామ పంచాయతీ భవనానికి స్థలాన్ని స్వీకరించి ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేయించి గ్రామపంచాయతీ నిర్మాణ పనులు చేపడుతూ గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ, అందుబాటులోకి తీసుకొస్తామని ఎలక్షన్ ముందర హామీ ఇచ్చిన సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, నుండి నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారుల,తో రాజకీయ నాయకుల,తో గ్రామ ప్రజల,తో మమేకమై గ్రామపంచాయతీ నూతన భవనం కొరకు స్థలము సేకరించి భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా అధికారులను సమన్వయం చేసుకొని భవనాన్ని త్వరగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మాధవి మాధవరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మనీ, పిఆర్ ఏ.ఈ మస్తాన్, వార్డు నెంబర్ నాయకులు వెంకటేష్, సుకుమారు, కవి, దర్గయ్య, నరేష్ గౌడ్, కిషన్ గౌడ్, సత్యారెడ్డి, డబ్బా నరసింహ, రామన్ గౌడు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల మహాజాతర..

- ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా ,ఫిబ్రవరి 5,పాపన్నపేట:**
తెలంగాణ రాష్ట్రంలోనే మేడారం జాతర తర్వాత అత్యంత వైభవంగా జరిగే రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతరకు ముహూర్తం ఖరారైంది. ఏడు పాయల మధ్య వెలిసిన ఆ వనదుర్గమ్మ సాక్షిగా, ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం , ఆలయ కమిటీ సర్వ సిద్ధం చేస్తోంది. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి, అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రానికి ఏటా కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా జాతరలో భాగంగా మొదటి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకోనున్నారు. రెండో రోజైన ఫిబ్రవరి 16న జాతరలోనే ప్రధాన ఘట్టమైన 'బండ్ల ఉత్సవం' అత్యంత కోలాహలంగా సాగుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదర్శనగా తిరుగుతూ మొక్కులు తీర్చుకుంటారు. ఆఖరి రోజైన ఫిబ్రవరి 17న రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగుస్తుంది. ఈ జాతరకు కేవలం మెదక్ జిల్లా నుంచే కాకుండా సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ , పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా సుమారు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ జనసమూహానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు స్నానాల సమయంలో ఇబ్బంది కలగకుండా మంజీరా నదిలోకి నీటిని విడుదల చేయడంతో పాటు, ఘాట్ రోడ్ల మరమ్మతులు, బారికేడ్ల నిర్మాణం , తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. రవాణా సౌకర్యం కోసం తెలంగాణ ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడపనుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, భారీ పోలీస్ బందోబస్తును కూడా మోహరిస్తున్నారు. వనదుర్గమ్మ ఆశీస్సుల కోసం వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## రామలింగేశ్వరుండి శోభాయాత్ర

**టీ మీడియా ఫిబ్రవరి 5, పెబ్బేరు :**
గురువారంపెబ్బేర్ పట్టణంలోనీ రామలింగేశ్వరస్వామి దేవాలయం నుండి శోభా యాత్ర ప్రారంభం అయినది ఉదయం 7 గంటల నుండి శోభయాత్రకు బయల్దేరి పట్టణంలో విధి వీధిలో భక్తులకి దర్శనం ఇచ్చిన రామలింగేశ్వరుడు శివ భక్తులు హిందూ బంధువులు అందరూ ఈ కార్యక్రమంలోపెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన ఆలయం కమిటీసభ్యులు కార్యక్రమంలో శివ స్వాములు శివ భక్తులు ప్రజలు శోభా యాత్ర ను విజయవంతం చేయడం జరిగింది అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.





## బరిలోకి రాజకీయ వారసులు

- వికారాబాద్ నుంచిలో స్పీకర్ కుమార్తె

**టి మీడియా, ఫిబ్రవరి 5 ,హైదరాబాద్ :**
మున్సిపల్ ఎన్నికల బరిలోకి రాజకీయ వారసులు దిగారు. దీంతో పురపోరు ఆసక్తికరంగా మారింది. అగ్రనాయకులు పట్టణాల్లోనే బైఠాయించి తమ వారసులను గెలిపించుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె అనన్య వికారాబాద్ మున్సిపల్ 17వ వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆమె గెలు పుకోసం స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్రంగా యత్నిస్తున్నారు. అక్కడ ఆమె విజయం సాధిస్తే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యే అవకాశాలున్నాయని సమాచారం. తన తండ్రి స్పీకర్ గా ఉన్నందున తాను స్థానిక సమస్యలపై దృష్టి సారించలేక పోతున్నారని, తనను గెలిపి స్తే తాను అందరికీ అందుబాటులో ఉండి వికా రాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానంటున్నారు.ఇదిలా ఉండగా నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ తమ్ముడు నగేష్ షట్కార్ 8 వార్డు కౌన్సి లర్ గా పోటీ చేస్తున్నారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ అన్న కొడుకు సాగర్ షెట్కర్ ఏడో వార్డు నుంచి బరిలోకి దిగారు. ఎంపీ తమ్ముడు నగేష్ షట్కర్ ఖేడ్ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నా రని సమాచారం. దీంతో పాటు ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ మంత్రి, బీఆర్ఎ స్ సీనియర్ నేత జోగు రామన్న తనయుడు ప్రేమేందర్ పోటీ చేస్తున్నారు. 34వ వార్డునుం చి బరిలోకి దిగిన ఆయన మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఆశిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 48వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే మాలెం మల్లేశం కుమారుడు మధు బరిలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. 2020 ఎన్నికల్లో మధు 33వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి పా లయ్యారు. ఈ సారి గెలుపే లక్ష్యంగా మరో ప్ర యత్నం చేస్తుండటం గమనార్హం. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యనేతల వారసులు బరిలోకి దిగడంతో ఆయా స్థానాలపై అందరి దృష్టి నెలకొంది.

# భానుడి ఉగ్రరూపం

**టి మీడియా, ఫిబ్రవరి 5, న్యూఢిల్లీ:**
భానుడు గత కొద్దిరోజులుగా ఉగ్రరూపం దాల్చాడని, శక్తిమంతమైన అగ్నిజ్వాలలను కక్కుతున్నాడని ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతరిక్ష సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ పరిణామాల కారణంగా సంభవించే రేడియో బ్లాక్ అవుట్ పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తెలిపింది. సూర్యగోళం ఎర్రబడినప్పుడు తీవ్రమైన సౌర తుఫానులు సంభవిస్తాయి. ఇక ఆ తుఫానులు భూగోళం దిశగా సాగితే అంతరిక్షంలో భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలు మాడిమసైపోతాయి.టీవీ సిగ్నల్స్‌కు అంతరాయం ఏర్పడుతుంది. రాడార్లు, విద్యుత్తు గ్రిడ్‌లు ప్రభావితమవుతాయి. సూర్య కుటుంబంలో సంభవించిన పరిణామాల నేపథ్యంలో అంతరిక్షంలో క్రియాశీలంగా ఉన్న భారత్‌కు చెందిన 50 ఉపగ్రహాలను అనుక్షణం పరిశీలిస్తున్నామని ఇస్రో అధికారులు తెలిపారు. సౌర తుఫానుల కారణంగా ఈ ఉపగ్రహాలు ప్రభావితమైతే దేశంలో కమ్యూనికేషన్, నావిగేషన్ వ్యవస్థలు దెబ్బతినే అవకాశం ఉంది. ముఖ్యంగా రేడియో బ్లాక్‌అవుట్ ఏర్పడితే విమానాలు, నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఇస్రో టెలిమెట్రీ విభాగం డైరెక్టర్ అనిల్‌కుమార్ చెప్పారు. ఎక్కడైనా కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతింటే వెంటనే దాన్ని మరమ్మతు చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రౌండ్ స్టేషన్లు ఇప్పటికే మిషన్ కంట్రోల్ కేంద్రాలను అప్రమత్తం చేశాయని, ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.



**సూర్యుని కోపానికి కారణం!**
సూర్యుని ఉపరితలంపై కొన్నిసార్లు తాత్కాలిక మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఆ చుట్టుపక్కల ప్రాంతంకంటే ముదురు రంగులో ఉంటాయి. దీనిని యాక్టివ్ రీజియన్ 14366 అని పిలుస్తారు. అయస్కాంతపరంగా ఎంతో సంక్లిష్టమైన ఈ మచ్చల సమూహం ఒక్కసారిగా తీవ్రస్థాయిలో ఏర్పడటాన్ని సౌర అలజడిగా లేదా అధిక సూర్యతాపం అని పేర్కొంటారు. గత కొద్ది రోజులుగా ఈ అలజడి తరచుగా సంభవిస్తున్నది. దీంతో నాలుగుసార్లు అత్యంత తీవ్రస్థాయిలో బలమైన అగ్నిజ్వాలలు వెలువడ్డాయి. ఈ జ్వాలల్లో ఎక్స్8.1 తరగతి జ్వాల ఈ ఏడాది సంభవించిన శక్తిమంతమైనదిగా శాస్త్రవేత్తలు అభివర్ణించారు. ఈ జ్వాలలు ఈ నెల 1, 2 తేదీల్లో అతి తీవ్రస్థాయిలో వెలువడ్డాయని నాసా ధ్రువీకరించింది.

**భారత్‌పై ప్రభావం**
అత్యంత తీవ్రత కలిగిన ఈ సౌర మంటలు భారీ పరిమాణంలో విద్యుదయస్కాంత రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇవి కాంతి వేగంతో భూమిని చేరుకుంటాయి. అయితే ఈ రేడియేషన్ వల్ల భూమిపైనున్న మానవులకు ప్రత్యక్షంగా ఎటువంటి హాని కలుగకపోయినా.. భూమి ఎగువ వాతావరణంలోని విద్యుదావేశం కలిగిన పొర.. అయనోస్పియర్‌ను దెబ్బతీయవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. ఫలితంగా కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినవచ్చని, నౌకలు, విమానాల నావిగేషన్ వ్యవస్థ ప్రభావితం కావచ్చునని, ఉపగ్రహాలు రేడియేషన్‌కు గురికావచ్చని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్

- నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**టి మీడియా, ఫిబ్రవరి 5 ,హైదరాబాద్ :**
గ్రామాల అభివృద్ధికి కీలకంగా ఉపయోగపడే 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ.259.36 కోట్ల నిధులను విడుదల చేసింది. ఇది రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఊరటనిచ్చే పరిణామంగా చెప్పుకోవచ్చు. ఎన్నికల ఆలస్యంగా జరగడంతో రెండేళ్లపాటు ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. 2024--25, 2025--26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ.. పలు కారణాలవల్ల గత రెండేళ్లుగా నిలిచిపోయాయిబీసీ రిజర్వేషన్ల పెంపు అంశం, దానిపై వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడం ఈ జాప్యానికి ప్రధాన కారణమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాతే పెండింగ్ నిధులు విడుదల చేస్తామని స్పష్టంగా ప్రకటించింది. ఎన్నికలు లేని పరిస్థితిలో నిధుల విడుదల సాధ్యం కాదన్న కేంద్ర వైఖరి కారణంగా గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయిఅయితే కేంద్ర పెద్దలతో రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క పలు దఫాలు చర్చలు జరిపి నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. అయినప్పటికీ ఎన్నికలు పూర్తికాకపోవడం కారణంగా నిధుల విడుదల సాధ్యపడలేదు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే శాశ్వతంగా రద్దయ్యే ప్రమాదం ఉండటంతో సీతక్క ప్రక్రియను వేగవంతం చేశారు. పంచాయతీ ఎన్నికలు పూర్తికాగానే పెండింగ్ నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు.ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి సుమారు రూ.3000 కోట్ల వరకు నిధులు రావాల్సి ఉంది. అందులో తొలి విడతగా రూ.259.36 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ రావడంతో పంచాయతీల్లో ఆశలు చిగురించాయి. మిగిలిన నిధులను కూడా దశలవారీగా విడుదల చేయాల్సి ఉంది.
తొలి విడత నిధుల విడుదలపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తంచేశారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అదే సమయంలో మిగిలిన పెండింగ్ నిధులను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క కోరారు. గ్రామ స్వరాజ్యం బలోపేతం కావాలంటే గ్రామ పంచాయతీలకు సమయానికి నిధులు అందడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు.




## ఆఫీసు బిల్డింగ్‌పై నుంచి దూకి చనిపోయింది..

-కూకట్ పల్లిలో విషాద ఘటన

**టి మీడియా, ఫిబ్రవరి 5 , కూకట్ పల్లి:** పనిచేస్తున్న ఆఫీసు భవనంపై నుంచి దూకి అనిత (23) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. అనారోగ్య సమస్యతో బాధపడుతూ అనిత ఆత్మహత్య చేసుకుందని పోలీసులు తెలిపారు. అనిత తల్లి రాధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.బాచుపల్లికి చెందిన శ్రీనివాసులుతో 2021లో అనితకు వివాహం జరిగింది. వీరికి ఒక పాప కూడా ఉంది. బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో దంపతులు నివాసం ఉంటున్నారు. ఫిబ్రవరి నాలుగో తేదీన సిబిసిఐడి కాలనీలో తను పనిచేస్తున్న ఆఫీసు భవనం పై నుంచి దూకి అనిత ఆత్మహత్య చేసుకోవడంతో స్థానికంగా విషాదం నెలకొంది.వర్క్ ప్రెషర్ తట్టుకోలేక ఓ ఐటీ ఉద్యోగి, ఒంటరితనంతో దివ్యాంగుడు, ఆర్థిక ఇబ్బందులతో మరో యువకుడు హైదరాబాద్ సిటీలో ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని అమలాపురం తిలకుప్పకు చెందిన సతీశ్ (31) గచ్చిబౌలిలో ఉంటూ ఓ ఐటీ కంపెనీలో పనిచేస్తున్నాడు. సతీశ్ భార్య ఇటీవల సొంతూరికి వెళ్లగా, బుధవారం ఉరేసుకుని చనిపోయాడు. జాబ్?లో ప్రెషర్ అవుతుందని సతీశ్ చెబుతుండేవాడని బాధిత కుటుంబసభ్యులు ఫిర్యాదులపేర్కొన్నారు.ఏపీలోని రాజమండ్రికి చెందిన పి. శ్రీనివాస్ (40) కూకట్?పల్లిలోని ప్రశాంత్?నగర్?లో నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. దివ్యాంగుడైన ఆయన బుధవారం ఇంట్లో ఫ్యాన్?కు ఉరేసుకుని చనిపోయాడు. లెటర్?లో 'జీవితంపై విరక్తి కలిగింది, తల్లిని బాధపెడుతున్నాను, అందుకే చనిపోతున్నాను, నా చావుకు ఎవరూ కారణం కాదు' అని రాశాడు.కడప జిల్లా బద్వేల్?కు చెందిన ఎం. వెంకటేష్ (30) ఎంబీఏ పూర్తి చేశాడు. హైదరాబాద్?లో ఉద్యోగం చేసేందుకు సొంతూరు నుంచి బయలుదేరి ఈ నెల 3న మియాపూర్ చేరుకున్నాడు. అదే రోజు ఉదయం మియాపూర్ బొమ్మరిల్లు దగ్గర గడ్డి మందు తాగి 108కు కాల్ చేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులతోనే వెంకటేశ్ చనిపోయినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.






## వివరణ ఇచ్చాకే అడుగు పెట్టాలి

### పవన్ కల్యాణ్ కు పీసీసీ చీఫ్ అల్టిమేటం

**టి మీడియా, ఫిబ్రవరి 5 ,హైదరాబాద్ బ్యూరో :**జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో తెలంగాణపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చాకే ఇక్కడ అడుగు పెట్టాలని అల్టిమేటం జారీ చేశారు. సినీ నటుడిగా పవన్ కళ్యాణ్, చిరంజీవిలకు తాను అభిమానినే అని అన్నారు. పవన్ కళ్యాణ్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పవన్ కాళ్లపై మోకరిల్లాల్సిన దుస్థితి బీజేపీకి వచ్చిందన్నారు. తెలంగాణలో ఆ పార్టీ అధ్యక్షునికే దిక్కు దివానా లేదు... ఇక తెలంగాణ వ్యతిరేకి అయిన పవన్ చెబితే తెలంగాణలో ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి 7, 8న తెలంగాణలో ప్రచారం చేయనున్నారు. బీజేపీ,జనసేన అభ్యర్థుల విజయం కోసం త్వరలో రూట్ మ్యాప్ ఖరారు కానుందని జనసేన ప్రకటించిన సంగతి తెలిసిందే.బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ఓటు బ్యాంకు లేక బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వాఖ్యలకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. 12 ఏళ్లుగా రాష్ట్రానికి ఇక్కడి ఎంపీలు చేసింది ఏంటని.. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీకి ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపారని విమర్శించారు. ఎన్నికలు రాగనే కులం పేరిట, మతం పేరిట చిచ్చుపెట్టి బీజేపీ విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 శాతం సీట్లు గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు మహేశ్ కుమార్ గౌడ్.



## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**టి మీడియా, ఫిబ్రవరి 5 సుల్తానాబాద్:** చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు యువ మహిళా న్యాయవాది స్వప్న ను దుండగులు అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ దారుణ హత్యకు నిరసనగా గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు హేయమైన చర్య అని, వారి రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొయిని భూమయ్య , న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, జోగుల రమేష్, చిలుక ఆనంద్, వంగళ యుగేందర్ రెడ్డి, వేముల స్నేహ తదితరులు పాల్గొన్నారు.

